


# న్యూస్ తెలంగాణ

సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.in    Follow us on:

| సంపుటి : 7 | సంచిక :337 | శుక్రవారం, మే 16.2025 | ఎడిటర్ : సాయి మనోహర్ | పేజీలు : 10 | వెల : 3/- |
|---|---|---|---|---|---|

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.



హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రసారమవుతున్న " న్యూస్ తెలంగాణ " నందు పనిచేయుటకు జిల్లాల వారీగా నియోజకవర్గాల వారీగా అర్హత, అనుభవం ఉన్న రిపోర్టర్లు కావలెను

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను

సీనియర్లకు ప్రాధాన్యత

ఆశక్తి కలవారు సంప్రదించగలరు

ఇంటర్వ్యూలు జరుగుచున్నవి

తెలంగాణ News TV న్యూస్ తెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక

H.O. : 2-3-720/1/A/5, 3rd Floor, Zinda Tilismath Road, Ganga nagar, Amber Pet, Hyderabad-500013

: 9063286369,7993110686,





జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో త్రివేణీ సంగమంలో సరస్వతి పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ తదితరులు స్నానమాచరించి సరస్వతి నదికి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పుష్కరస్నానం చేస్తే ముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. సరస్వతి పుష్కరాలు తన హయాంలో రావడం సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు రాబోతున్నాయని, సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను మోడల్‌గా తీసుకుంటామని ఆయన వివరించారు. రెండు వందల కోట్లతో కాళేశ్వరం అభివృద్ధి చేస్తామన్నారు. గ్రీన్ చానెల్ ద్వారా నిధులిస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలతో సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా టెంట్ సిటీ ఏర్పాటు చేశామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భారీగా భక్తులు తరలి వస్తున్నారన్నారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి కోసం వందకోట్లు కేటాయించాలని, ఆర్థిక హబ్ గా




## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

**- గ్రామ శాఖ అధ్యక్షుడిగా షేక్ జహూర్ - ఉపాధ్యక్షుడిగా షేక్ అమీన్ సాహెబ్ - జనరల్ సెక్రెటరీగా కొండా దుర్గా శంకర్**


**- ట్రెజరీగా కొండా శిరీష**

చింతకాని / మే 15 / న్యూస్ తెలంగాణ :- తెలుగుదేశం పార్టీ వందనం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం వందనం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గ్రామ తెదేపా సీనియర్ నాయకులు షేక్ అమీన్ సాహెబ్ అధ్యక్షతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు కమిటీ పేర్లు మరియు పదవుల వివరాలు తెలిపారు. అధ్యక్షుడిగా షేక్ జహుర్, ఉపాధ్యక్షుడిగా షేక్ అమీన్ సాహెబ్, జనరల్ సెక్రెటరీగా కొండా దుర్గా శంకర్, ట్రెజరీగా కొండా శిరీష ఎన్నికయ్యారు. అధ్యక్ష ఎన్నిక అనంతరం షేక్ జహుర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యరహితంగా సిమెంట్ ఉత్పత్తి

**- 2060 నాటికే 'నెట్ జీరో' స్థాయికి..**

**అంబుజా సిమెంట్స్ ఎండీ అజయ్ కపూర్**




**ఆగస్టు 15 నాటికి ఖమ్మం-దేవరపల్లి**

## హైవే సిద్ధం

**ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి : మంత్రి తుమ్మల**



ఖమ్మం, మే15 వేంసూరు: ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఆగస్టు 15 నాటికి మిగిలిన పనులు పూర్తిచేసి వాహన రాకపోకలను ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. నేషనల్ హైవే అథారిటీ,

## భారత్ సూపర్ ఆఫర్!



**అమెరికా సరుకులపై సుంకాలు మొత్తం ఎత్తేస్తానని ముందుకొచ్చింది**

**ఆ మేరకు ఒప్పందానికి సిద్ధమైంది - ట్రంప్ మరో సంచలన ప్రకటన**

**- భారత్ బదులు అమెరికాలో ప్లాంట్లు నిర్మించాలని యాపిల్‌కు సూచన**

**భారత్-పాక్ యుద్ధాన్ని ఆపలేదు.. ఆపేందుకు సాయం చేశానని వెల్లడి**

**భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు నడుస్తున్నాయి**

**ఇంకా ఏమీ ఖరారు కాలేదు.. ముందే తీర్పులివ్వటం అపరిపక్వత**

**విదేశాంగ మంత్రి జైశంకర్ సిందూర్ నిలిపివేతకు, ట్రంప్ ప్రకటనకు సంబంధముందా: జైరాం**

## పకృతి విధ్వంసానికి సీఎందే బాధ్యత: కేటీఆర్

హైదరాబాద్, మే 15 కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రకృతి విధ్వంసం, రూ.10 వేల కోట్ల అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై గురువారం విచారణ సందర్భంగా అధికారులపై



## 19న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం?

హైదరాబాద్, మే 15 : రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 19న జరిగే అవకాశం ఉంది. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంపై ఈ భేటీలో చర్చించనున్నారని సమాచారం. నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంత మంది అర్హులవుతారు, ఎంతమేర నిధులు అవసరమవుతాయన్న వివరాలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంపై కూడా మంత్రిమండలి చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



# కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో త్రివేణీ సంగమంలో సరస్వతి పుష్కరాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ తదితరులు స్నానమాచరించి సరస్వతి నదికి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. పుష్కరస్నానం చేస్తే ముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. సరస్వతి పుష్కరాలు తన హయాంలో రావడం సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు రాబోతున్నాయని, సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను మోడల్‌గా తీసుకుంటామని ఆయన వివరించారు. రెండు వందల కోట్లతో కాళేశ్వరం అభివృద్ధి చేస్తామన్నారు. గ్రీన్ చానెల్ ద్వారా నిధులిస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సీఎం ఆదేశాలతో సరస్వతి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేశామన్నారు. వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా టెంట్ సిటీ ఏర్పాటు చేశామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్ నుంచి భారీగా భక్తులు తరలి వస్తున్నారన్నారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి కోసం వందకోట్లు కేటాయించాలని, ఆర్థిక హబ్ గా తీర్చిదిద్దాలని, రామగిరి ఖిల్లాను టూరిజం స్పాట్ గా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు.అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఆంధ్రాను మరిపించేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నదిలో ప్లాస్టిక్ సంచులు వదలొద్దని, వచ్చే 12 రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వానికి లక్ష్మీకటాక్షం కావాలన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశాన్ని ఆకర్షించేలా పుష్కరాలకు భారీ ఏర్పాట్లు చేశారని అన్నారు. సరస్వతి మాత అందరికీ విద్యాబుద్ధులు ఇవ్వాలని పొన్నం ప్రభాకర్ కోరారు.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించడమా?

న్యూఢిల్లీ, మే 15: రాష్ట్రాల బిల్లులు ఆమోదించే విషయంలో గవర్నర్, రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నించారు. శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టు గత నెల 8న సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇలాంటి అంశాలపై 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలంటూ గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. ఈ తీర్పును రాష్ట్రపతి ప్రశ్నించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని? అది ఎలా చెల్లుబాటు అవుతుందని ముర్ము అడిగారు. రాజ్యాంగంలోని 143(1) అధికరణం ప్రకారం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించుకొన్న రాష్ట్రపతి ముర్ము.. ఈ మేరకు సుప్రీంకోర్టును వివరణ కోరారు. రాజ్యాంగంలోని 200 అధికరణం కింద బిల్లులకు ఆమోదం తెలపడం, నిలిపి ఉంచడం, రాష్ట్రపతి పరిశీలనకు పంపే ప్రక్రియలో గవర్నర్లకు కొన్ని అధికారాలు ఉంటాయి. అదేసమయంలో ఈ ప్రక్రియకు గడువు కూడా ఏమీ లేదు. అలాగే 201 అధికరణం ప్రకారం రాష్ట్రపతికి కూడా అధికారాలు ఉంటాయి. ఆ అధికరణంలో కూడా గడువు విధించలేదు. ఈ నేపథ్యంలోనే బిల్లుల ఆమోదానికి గవర్నర్, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించడంపై ముర్ము 14 ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశంపై స్పందించేందుకు సుప్రీంకోర్టు నూతన సీజేగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

రాష్ట్రపతి సుప్రీంకోర్టును అడిగిన ప్రశ్నలివే..

1. గవర్నర్ వద్దకు బిల్లులు వచ్చినప్పుడు ఆర్టికల్ 200 కింద ఆయనకు ఉండే రాజ్యాంగపరమైన అవకాశాలు ఏంటి?
2. ఆ అవకాశాల విషయంలో మంత్రివర్గం సలహాలకు గవర్నర్ కట్టుబడి ఉండాలా?
3. ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణ మేరకు తీసుకునే నిర్ణయంపై న్యాయ సమీక్ష చేయొచ్చా?
4. ఆర్టికల్ 200 కింద గవర్నర్ తీసుకునే నిర్ణయాలపై న్యాయ పరిశీలన చేయకుండా ఆర్టికల్ 361 ప్రకారం పూర్తిగా నిషేధించవచ్చా?
5. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్లకు అధికారాలు ఉండగా.. రాజ్యాంగపరంగా ఎలాంటి గడువూ విధించకపోయినా.. బిల్లుల ఆమోద ప్రక్రియలో వారికి కోర్టులు గడువులు విధించవచ్చా? ఏ ప్రక్రియను అనుసరించాలనే విషయాన్ని సూచించవచ్చా?
6. ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారాలపై న్యాయ సమీక్ష చేయొచ్చా?
7. రాష్ట్రపతికి కోర్టులు గడువు విధించవచ్చా? ఆర్టికల్ 201 ప్రకారం విచక్షణాధికారాల వినియోగానికి సంబంధించిన ప్రక్రియను సూచించవచ్చా?
8. గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునే విషయంలో రాష్ట్రపతి తప్పనిసరిగా ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని తీసుకోవాలా?



9. అధికారికంగా చట్టం అమల్లోకి రాకముందు.. ఆర్టికల్ 200, 201 కింద గవర్నర్, రాష్ట్రపతి తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమేనా?
10. ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్‌కు సంక్రమించిన రాజ్యాంగపరమైన అధికారాలను మార్చడం లేదా నిరాకరించడం న్యాయ వ్యవస్థకు సాధ్యమా?
11. ఆర్టికల్ 200 కింద గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్రంలో చట్టం అమల్లోకి వస్తుందా?
12. రాజ్యాంగ వివరణకు సంబంధించిన అంశాలున్న కేసుల్లో తీర్పులు ఇచ్చే ముందు ఆర్టికల్ 145(3) కింద కనీసం ఐదుగురు సభ్యులున్న విస్తృత ధర్మాసనానికి సిఫారసు చేయాల్సిన బాధ్యత సుప్రీం ధర్మాసనానికి ఉండదా?
13. ఆర్టికల్ 142 కింద విధానపరమైన అంశాల్లో చట్టపరమైన, రాజ్యాంగపరమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు ఇచ్చే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా?
14. కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు ఆర్టికల్ 131 పరిధిలో కాకుండా, వాటిని పరిష్కరించే అధికారాన్ని రాజ్యాంగం సుప్రీంకోర్టుకు కల్పించిందా?

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇదే..
తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను వెనక్కి పంపితే అందుకు గల కారణాలనూ తెలపాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తేల్చిచెప్పింది. రాజ్యాంగంలోని 142వ అధికరణం ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని తెలిపింది.

# భారత్ సూపర్ ఆఫర్!


దోహా, మే 15: అమెరికాకు చెందిన సరుకులపై అన్ని రకాల సుంకాలను ఉపసంహరించుకోవటానికి సిద్ధంగా ఉన్నట్లు భారత్ తమకు తెలిపిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఖతార్ పర్యటనలో ఉన్న ట్రంప్ ఆ దేశ రాజధాని దోహాలో గురువారం జరిగిన ఓ వాణిజ్య సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ సంచలన ప్రకటన చేశారు. ఎటువంటి సుంకాలు లేని ఒప్పందానికి సిద్ధంగా ఉన్నట్లు భారత్ నుంచి ప్రతిపాదన వచ్చిందన్నారు. ట్రంప్ ప్రకటనపై భారత విదేశాంగమంత్రి జైశంకర్ స్పందిస్తూ.. 'భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. అవి సంక్లిష్టమైనవి. అన్నింటిపైనా స్పష్టత వచ్చే వరకూ నిర్ణయం తీసుకోవటం అంటూ ఉండదు. ఏ వాణిజ్య ఒప్పందమైనా ఇరుదేశాలకు లబ్ధి చేకూర్చాలి. దీనిపై ముందే తీర్పులు ప్రకటించేయటం అపరిపక్వత అవుతుంది' అని పేర్కొన్నారు. కాగా, భారత్ సుంకాలు వేయబోనని చెప్పిందన్న ట్రంప్ ప్రకటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్‌లో పలు ప్రశ్నలు సంధించారు. 'కేంద్ర వాణిజ్యమంత్రి ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ట్రంపేమో దోహా నుంచి మరో భారీ ప్రకటన చేశారు. ప్రధానమంత్రి ఈ వ్యవహారంపై ఏమీ మాట్లాడటం లేదు. ఇంతకూ ఆయన (మోదీ) దేనికి అంగీకరించారు? ఆపరేషన్ సిందూర్ నిలిపివేతకు ట్రంప్

అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఖరారు కోసం చర్చలు జరిపేందుకు కేంద్ర వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్ ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. భారత ఉత్పత్తుల మీద ట్రంప్ ఇటీవల 26 శాతం సుంకం విధించి, ఆ తర్వాత 90 రోజుల తాత్కాలిక మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ గడువు ముగియకముందే ఇరుదేశాల వాణిజ్య ఒప్పందాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని భారత్ ప్రయత్నిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

భారత్‌లో వద్దు.. అమెరికాలో నిర్మించండి

దోహా వాణిజ్య సదస్సులో ట్రంప్ మరో వివాదాస్పద ప్రకటన చేశారు. చైనా నుంచి భారత్‌కు ఐఫోన్ ప్లాంట్లను భారీ ఎత్తున తరలిస్తున్న ఆపిల్ కంపెనీకి ఆ పని చేయవద్దని ట్రంప్ సూచించారు. ఆపిల్ సీఈఓ టిమ్‌కుక్‌తో అంతకుముందు రోజు జరిగిన సంభాషణ వివరాలను ఈ మేరకు వెల్లడించారు. భారత్‌లో నిర్మించేబదులు అమెరికాలో ఐఫోన్ తయారీ ప్లాంట్లను నిర్మించాలని టిమ్‌కు సూచించానని, భారత్ తన అవసరాలు తాను చూసుకోగలదని చెప్పానన్నారు. ఇక మీదట అమెరికాలో యాపిల్ కంపెనీల్లో ఉత్పత్తి పెరగనుందన్నారు. అయితే, భారత్‌లో పెట్టుబడులకు సంబంధించి తమ ప్రణాళికలపై ట్రంప్ ప్రకటన ప్రభావం ఉండబోదని యాపిల్ కంపెనీ ఉన్నతాధికారులు స్పష్టం చేసినట్లు కేంద్రప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. యాపిల్ ఉత్పత్తుల తయారీ ప్రధాన కేంద్రాల్లో ఒకటిగా భారత్‌ను చూస్తామని వారు తెలిపినట్లు పేర్కొన్నాయి.

# కాలుష్యరహితంగా సిమెంట్ ఉత్పత్తి




హైదరాబాద్ పర్యావరణానికి హాని కలగని రీతిలో సిమెంట్ ఉత్పత్తి చేయడంలో భారత సిమెంట్ పరిశ్రమ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉందని అదానీ గ్రూప్ కంపెనీ అంబుజా సిమెంట్ ఎండీ, గ్రీన్ సిమెంటెక్, 2025 సదస్సు చైర్మన్ అజయ్ కపూర్ చెప్పారు. ఈ విషయంలో అమెరికా, యూరప్ దేశాలు కూడా మనకు సాటి రావన్నారు. గ్రీన్ సిమెంటెక్-2025 సదస్సు సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం 2070 కంటే పదేళ్ల ముం దే భారత సిమెంట్ పరిశ్రమ జీరో కాలుష్య (నెట్ జీరో) స్థాయికి చేరుకుంటుందన్నారు. ఉత్పత్తిలో వెలువడే వేడిని సైతం ఇంధనంగా మార్చుకోవడం ద్వారా సిమెంట్ కంపెనీలు తమ ఇంధన అవసరాల్లో 40్న తీర్చుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. పరిశ్రమ తీసుకున్న చర్యలతో ప్రస్తుతం ఒక టన్ను సిమెంట్ ఉత్పత్తితో వెలువడే కార్బన్ డయాక్సైడ్‌ను 800 కిలోలకు పరిమితం చేసినట్టు సాగర్ సిమెంట్స్ జేఎండీ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# పకృతి విధ్వంసానికి సీఎందే బాధ్యత: కేటీఆర్



హైదరాబాద్, మే 15 కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రకృతి విధ్వంసం, రూ.10 వేల కోట్ల అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై గురువారం విచారణ సందర్భంగా అధికారులపై సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రేవంత్ రెడ్డి మూర?త్వంతో అధికారులు జైలుశిక్ష అనుభవించే పరిస్థితి నెలకొందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రేవంత్‌రెడ్డి తప్పులను ఒప్పుకుని, అక్కడ బుల్డోజర్లతో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలని, లేదంటే ఆయనకూ కోర్టు శిక్షలు తప్పవన్నారు.


## ఆగస్టు 15 నాటికి ఖమ్మం-దేవరపల్లి హైవే సిద్ధం

### ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి : మంత్రి తుమ్మల



ఖమ్మం, మే15 వేంసూరు: ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఆగస్టు 15 నాటికి మిగిలిన పనులు పూర్తిచేసి వాహన రాకపోకలను ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. నేషనల్ హైవే అథారిటీ, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో కలిసి ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులను ఆయన గురువారం పరిశీలించారు.
ఏపీలోని చింతలపుడి మండలం గుడిపట్లగూడెం గ్రామం నుంచి వైరా, కొణిజర్ల మీదుగా ధంసలాపురం వరకు 100 కిమీల మేర కారులో ప్రయాణిస్తూ పనులను పరిశీలించిన తర్వాత అధికారులకు పలు సూచనలు చేశారు. హైవే పరిశీలన తర్వాత తుమ్మల మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ, ఏపీలో మొత్తం 5 ప్యాకేజీల కింద ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి పనులు ప్రారంభమయ్యాయని, అందులో 3 ప్యాకేజీలు ఖమ్మం జిల్లాలో చేపట్టినట్లు తెలిపారు. రూ.2214 కోట్లతో మూడు ప్యాకేజీల కింద జరుగుతున్న పనులు 80 శాతం పూర్తయ్యాయని చెప్పారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి ఇటు నాగపూర్ హైవేకు, సూర్యాపేట, హైదరాబాద్‌కు, ఖమ్మం-కొరివి, ఖమ్మం-కోదాడ, ఖమ్మం-వరంగల్‌కు పలు జాతీయ రహదారులను అనుసంధానించినట్లు తెలిపారు. దాంతో ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే కీలకంగా మారనుందన్నారు. ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి

# వివాహ వేడుక లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) మే 15
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరరావు - లింగమ్మ ల కుమారుడైన సాయి - సుక్కమ్మ ( కొణిజర్ల మండలం లింగగూడెం గ్రామానికి చెందిన మాదాసు కోటయ్య, నాగమణి ల కుమార్తె) ల కు జరిగిన క్రైస్తవ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పీటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా, అనురాగ దాంపత్యంతో జీవించాలని, వివాహం అనే శుభ కార్యక్రమం జీవితంలో ఒక మైలురాయి లాంటిదని, ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని మనసారా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన సమాచారం మేరకు ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, గత ఏప్రిల్ నెల నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఎంత లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, తీవ్ర నష్టం జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్ దొడ్ల వెంకన్న ఆవుల నరసింహారావు,బాదావత్ నాగరాజు తొండల ముత్తయ్య అనంతుల శ్రీను, వేముల బుచ్చిబాబు కొమ్మిని అప్పారావు, పల్లె ఉపేందర్ జలగం వెంకటేష్ ఆవుల వెంకన్న, ఆవుల నగేష్, జంపాల ఉపేందర్, మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు

# కె ఎల్పి లో మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికిన తెదేపా శ్రేణులు



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) మే 15కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కోసం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తనయుడు నందమూరి రామకృష్ణ కి ఖమ్మం కెఎల్పి లో మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు కేతినేని హరీష్ గుత్త సీతయ్య వడ్డె విజయ్ మందడపు సుధాకర్ గుండె పిన్ని నాగేశ్వరరావు నల్లమల్ల రంజిత్ డివిఎస్ నారాయణ తదితరులు కలిసి స్వాగతం పలికారు

# రాజీవ్ యువ వికాసం పథకంలో యూనిట్ కాస్ట్ మార్పు కి అవకాశం

ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) మే 25
పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయునది రాజీవ్ యువ వికాసం కింద 1.00 లక్ష నుండి 2.00 లక్షల వరకు మరియు 2.00 లక్షల నుండి 3.00 లక్షల 3.00 లక్షల నుండి 4.00 లక్షల వరకు ఉన్నటువంటి దరఖాస్తులను 50,000 మరియు 50 వేల నుండి లక్ష వరకు ఎవరైనా మార్చుకునే వారు ఉంటే వారి వద్ద నుండి దరఖాస్తు తీసుకొని మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించినచో యూనిట్ మార్చుటకు వీలవునని జిల్లా కలెక్టర్ తెలియజేశారు కావున దరఖాస్తులు పెట్టుకున్నటువంటి లబ్ధిదారులకు ఈ విషయం తెలియజేసి వారి వద్ద నుండి మార్చుకొనుటకు దరఖాస్తు తీసుకొని ఈ కార్యాలయంలో సమర్పించుటకు ఆదేశించనైనది మండల పరిషత్ అభివృద్ధి అధికారి

# ఈనెల 20న దేశావ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయండి



సిరికొండ ప్రతినిధి మే 15( న్యూస్ తెలంగాణ ) సార్వత్రిక సమ్మెతో కార్మికుల పోరాట స్ఫూర్తిని చాటుదాం ఈనెల 20న దేశావ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెతో కార్మికుల పోరాట స్ఫూర్తిని చాటుదాం అని కార్మికుల పోరాట పటిమతో కేంద్రం తెచ్చిన కొత్త లేబర్ కోడ్ లను వెనక్కి పంపుదాం అని టీయుసిఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్, రమేష్ పిలుపును ఇచ్చారు, సమ్మె జయప్రదం కోసం ధర్పల్లి మండలంలోని రేకులపల్లి గ్రామంలో ఉపాధి కూలీలతో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సిరికొండ ధర్పల్లి మండలాల సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయుసిఐ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతు గత 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం విజయవంతం చేయాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంకు అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికెఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ. రమేష్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, మండల నాయకులు బి. కిశోర్, ఎల్. నరేష్, ఎస్. కిశోర్, రాంచందర్, జాను,రవి తదితరులు పాల్గొన్నారు.

# చిరు(0)జీవికి ..దాత సాయం

**- ఆపదలో ఆదుకున్న చిన్న పిల్లల వైద్యులు.**

**- పెద్ద మనస్సుతో సాయం అందించిన చలసాని ఝాన్సీ.**





ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) మే 15
ఖమ్మం ముస్తఫా నగర్ లో హెూం గార్డుగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్ రఫీకి ఇద్దరు సంతానం. ఒక కుమార్తె , కుమారుడు ఉన్నారు. కుమారుడు మహ్మద్ అయాన్ కు చిన్ననాటి నుంచి గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. వయస్సు పెరిగిన తర్వాత గుండెకు శస్త్రచికిత్స చేయాల్సి వస్తుందని డాక్టర్లు తెలిపారు. అయాన్ ప్రస్తుతం మూడేళ్ల వయస్సుకు వచ్చాడు. అతనికి శస్త్రచికిత్స అత్యవసరమని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అందుకు గాను రూ.4 లక్షల వరకు వైద్య ఖర్చు అవుతుందని తెలిపారు. హెూం గార్డుగా విధులు నిర్వర్తించే రఫీ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో దాతల సాయం కోరాడు. ప్రముఖ న్యూస్ ఛానల్ లో పని చేస్తున్న ఖదీర్ ని ఆశ్రయించాడు. ఖదీర్ కు ఆప్తమిత్రులైన చిన్న పిల్లల వైద్యులు డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు ను సంప్రదించాడు. డా. కేవి కృష్ణ రావు హైదరాబాద్ లోని వైద్యులతో మాట్లాడి ఫీజు , ట్రీట్మెంట్ విషయంలో చొరవ తీసుకున్నారు. డా. కూరపాటి ప్రదీప్ కుమార్ కు కుటుంబ సంబంధాలు కలిగిన చలసాని ఝాన్సీ కుమార్తె -అల్లుడు వంశీ - సుప్రజల ద్వారా చిరంజీవి అయాన్ కు జరిగిన గుండె శస్త్ర చికిత్సకు లక్ష రూపాయల సాయం అందించి, అయాన్ ను దీవించారు. మనిషి మనిషికి ఉపయోగ పడాలని ఝాన్సీ అభిప్రాయ పడ్డారు. పక్షులు , జంతువులు తమ జాతికి సహాయం చేసుకుంటున్నట్లుగా , మానవ జాతి పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని కోరారు. వైద్యులు , జర్నలిస్టు సమక్షంలో లక్ష రూపాయల నగదును మహ్మద్ అయాన్ తండ్రి మహ్మద్ రఫీకి అందించారు. ఈ కార్యక్రమంలో డా. కూరపాటి ప్రదీప్ కుమార్ , డా. కేవి కృష్ణారావు , జర్నలిస్ట్ ఖదీర్ , చలసాని ఝాన్సీ , మంగా పాల్గొన్నారు.

# బోడుప్పల్ దళితుల భూ సమస్యపై సీఎం ను కలిసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

**- పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి...**



మేడిపల్లి మే 15( న్యూస్ తెలంగాణ) బోడుప్పల్ లో ఉన్న దళితుల భూ సమస్య పరిష్కారించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.దళితుల భూ సమస్య పై సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ మేయర్ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ అభివృద్ధి చెందడంతో దళితులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని ల్యాండ్ పుల్లింగ్ క్రింద ప్రభుత్వం లేఅవుట్ చేయగా కొన్ని ఇబ్బందులతో ఆగిపోవడం జరిగింది. దళితుల జీవితాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కరించేందుకు సీఎంను కలిసామని త్వరలోనే భూ సమస్య పరిష్కారమవుతుందన్నారు.దీనితో పాటు బోడుప్పల్ నగరాభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులంలో విజయవంతంగా స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్.

భద్రాద్రి జిల్లా బ్యూరో, భద్రాచలం15 మే 25 (న్యూస్ తెలంగాణ): ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ 810 సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ గురువారం నాడు భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ఆదేశానుసారం ఆర్.సి.ఓ అరుణ కుమారి ఆధ్వర్యంలో వివిధ కోర్సులకు మొత్తం విద్యార్థులు 810 సీట్లకు గాను 450 సీట్లు పారదర్శకంగా బాలురకు కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని, మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి సంబంధించి తదుపరి చర్యలు త్వరలో ప్రకటించబడతాయని అన్నారు.ఈనెల 16 శుక్రవారం నాడు బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ గిరిజన గురుకుల పాఠశాల(బాలికలు) భద్రాచలం నందు నిర్వహించబడునని తెలుపనైనది. ఈ కార్యక్రమంలో కృష్ణసాగర్ ప్రిన్సిపాల్ దేవదాస్, దమ్మపేట ప్రిన్సిపాల్ సీతారాం,గుండాల ప్రిన్సిపాల్ వీరస్వామి, సత్యనారాయణ, సింగరేణి ప్రిన్సిపాల్ భాస్కర్, తిరుమలయపాలెం ప్రిన్సిపాల్ హరికృష్ణ, భద్రాచలం ప్రిన్సిపాల్ పద్మావతి కె ఎస్ డి సైడ్ ప్రిన్సిపాల్ రమేష్ మరియు సురేష్, వివిధ కళాశాలల లెక్చరర్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## జీలుగు విత్తనాలు పంపిణి

ఇందల్వాయి మే 15 న్యూస్ తెలంగాణ నిజామాబాదు జిల్లా ఇందల్వాయి మండల కేంద్రం లో పంట పొలాల్లో వేసే జీలుగు విత్తనాలు నేడు పంపిణి చేస్తున్నట్లు ఇందల్వాయి సొసైటీ ఛైర్మెన్ చింతలాపల్లి గోపి తెలిపినారు.ఈ యొక్క జీలుగు విత్తనాలు 50% సబ్సిడీ తో రైతులకు అందిస్తున్నట్లు తెలిపినారు. జీలుగు విత్తనాలు కావాల్సిన రైతులు పట్టా పాసుబుక్ మరియు ఆధార్ జీరాక్స్ తీస్కొని రావాలని తెలిపినారు.జీలుగు వాడడం వల్ల పంట దిగుబడి పెరుగుతుంది అన్నారు ఇందల్వాయి సొసైటీ కీ అనుసంధానం ఉన్న అన్ని గ్రామా రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు . ఈ కార్యక్రమం లో సొసైటీ ఛైర్మెన్ సి చ్ గోపి గ్రామ రైతులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



సిరికొండ ప్రతినిధి మే 15 (న్యూస్ తెలంగాణ ) నిజామాబాద్ జిల్లా,సిరికొండ మండలం, కొండాపూర్ గ్రామ శివారులోని వాగులో నుంచి కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా సిరికొండ ఆర్ఐ గంగారాజం, రెండు ట్రాక్టర్లను పట్టుకొని పంచనామ నిర్వహించి సిరికొండ పోలీసులకు అప్పజెప్పగా రెండు ట్రాక్టర్ లను, డ్రైవర్లను యజమానులను పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిరికొండ ఎస్ఐ,ఎల్ రామ్ తెలిపారు, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే ఎస్సై రామ్ హెచ్చరించారు.

## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



సిరికొండ ప్రతినిధి మే 15 (న్యూస్ తెలంగాణ) సిరికొండ మండలం జగదాంబ తండా గ్రామంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి అదేశాలు మేరకు గ్రామ పంచాయతీ నూతన భవనం నిర్మాణం కొరకు గురువారం భూమి పూజ చేశారు, ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు, రవి నాయక్, ప్రవీణ్ నాయక్ జనార్ధన్ నరేందర్, మహిపాల్ ,బలరాం ,ప్రభాకర్ శివాజీ నాయక్, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాసం ఎంపికకు సంబంధం లేదు

**-అసత్య ప్రచారాలను నమ్మవద్దు -కాంగ్రెస్ నేత పరికపల్లి**



ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) మే 15 కొనిజర్ల మండల కేంద్రం నందు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత పదేళ్ల దొరల పాలనలో కల్వకుంట్ల కుటుంబానికే తప్ప తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడమే కాక, యువతకు ప్రభుత్వం తరపున ఏమాత్రం లబ్ధి చేకూరలేదని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో యువత స్వయం ఉపాధితో కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యువతకు స్వయం ఉపాధి కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువవికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని కొంతమంది దుష్ట శక్తులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చాం. ప్రతిపక్షాలు రాజకీయాల కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా వేగంగా జరుగుతుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారిగా మంజూరు పత్రాలు పంపిణీ జరుగుతుంది. అభ్యర్థులు ధైర్యంగా ఉండండి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఆయన అన్నారు.

# ప్రపంచ రికార్డు పోస్టర్ ల కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ

మేడిపల్లి మే 15( న్యూస్ తెలంగాణ)తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోపాల్ రెడ్డి నేతృత్వంలో జి.వి.ఆర్. కారాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆరో ప్రపంచ రికార్డు ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ ఉమా రమేశ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పదకొండవ సంవత్సరం సందర్భంగా నిర్వహించబడుతున్న విశిష్ట కార్యక్రమం.ప్రతి బేసి సంవత్సరంలో ప్రపంచ రికార్డు సృష్టించాలనే సంకల్పంతో జి.అమృత రెడ్డి,జి.ఘణ సంతోషిని రెడ్డి అనే ఇద్దరు సహోదరీలు గత ఐదు ప్రపంచ రికార్డులను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ ఏడాది వారు పదకొండు అధ్యాయాలు,121 స్వీయ రక్షణ సాంకేతికతలను కేవలం పదకొండు నిమిషాల్లో ప్రదర్శించనున్నారు.ఇది ప్రపంచవ్యాప్తంగా మొట్టమొదటి సారిగా జరిగే విభిన్నమైన రికార్డు ప్రయత్నంగా నిలవనుందిఈ కార్యక్రమం మే 25 ఉదయం 10:30 గంటలకు, నారాయణగూడలోని జి.వి.ఆర్.కారాటే అకాడమీ ప్రాంగణంలో నిర్వహించబడుతుంది.ఈ వేడుకకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ భారతదేశ



ప్రధాన సమన్వయకర్త బింగి నరేందర్ గౌడ్,లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ సమన్వయకర్త డాక్టర్ ఎం.విజయలక్ష్మి గౌరవ అతిథులుగా హాజరవుతారని నిర్వాహకులు గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమాన్ని జి.వి.ఆర్.కారాటే అకాడమీ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించవచ్చు అని తెలిపారు.

## భూభారతి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలి

**- వారంలోగా రేషన్ కార్డుల పరిశీలన పూర్తి చేయాలి..**
**- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..**
**- టెలి కాన్ఫిరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




భద్రాద్రి జిల్లా బ్యూరో, 15 మే 25 (న్యూస్ తెలంగాణ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద రైతులు, ప్రజల నుంచి ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపిన మీదట, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పెండింగ్ భూభారతి దరఖాస్తులు, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరియు పెండింగ్ ఎలక్షన్ దరఖాస్తులు పై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1679 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పెండింగ్ దరఖాస్తులు వివరాలను నివేదిక సమర్పించాలని ఏ స్థాయిలో ఎన్ని రోజులు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి అన్న వివరాలు తెలియ పరచాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అధికారులు పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు.

ప్రజా పాలన మరియు మీసేవ ద్వారా వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన వారంలోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ను ప్రామాణికంగా తీసుకుంటుందని, కాబట్టి పేదలకు అందించే సంక్షేమ పథకాల మంజూరులో రేషన్ కార్డు కీలకం అందువలన రేషన్ కార్డు కోసం చేసుకున్న దరఖాస్తు ల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త రేషన్ కార్డులు మరియు అదనపు కుటుంబ సభ్యుల జతపరచటం, చనిపోయిన వారి పేర్లను తీసివేయడం వంటివి త్వరితగతను పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎంత ఉంది సరిపడా బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేదా, ధాన్యం రవాణా అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తరలించడానికి ఎన్ని లారీలు అవసరమవుతుందో అంచనా వేసుకుని దానికి తగినట్టుగా రవాణాకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వాహనాలలో దాన్యం లోడింగ్ చేయుటకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. ఎక్కడైనా ధాన్యం రవాణా లో ఇబ్బంది కలిగితే పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియపరచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కేవలం ధాన్యంలోని తేమను చూడటం మాత్రమే కాకుండా, రంగు మారిన ధాన్యం గుర్తించి ఆ ధాన్యాన్ని విడిగా లారీలలో కాకుండా ట్రాక్టర్ ద్వారా మిల్లర్లతో సమన్వయ చేసుకొని రవాణా చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవకతవకలకు లేదా అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫారం 6, 7 మరియు 8 లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## చంద్రుగొండ మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విస్తృత పర్యటన





భద్రాద్రి జిల్లా బ్యూరో, 15 మే 25 (న్యూస్ తెలంగాణ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చండుగొండ మండలంలోని మంగయ్య బంజర, పోకలగూడెం, రావికంపాడు గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృతంగా పర్యటించి, గ్రామాల్లో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం, ఫారం పొండ్స్, కమ్యూనిటీ పశుశాల నిర్మాణ పనులను పరిశీలించారు. చంద్రుగొండ మండలంలో పర్యటనలో భాగంగా ముందుగా కలెక్టర్ మంగయ్య బంజర గ్రామపంచాయతీ పరిధిలోని మాలోతు పకీరీ వ్యవసాయ క్షేత్రంలో నిర్మిస్తున్న పారం పౌండ్ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంపొందించడానికి, భవిష్యత్ తరాలకు నీటి ఎద్దటి నివారించడానికి ఫామ్ పౌండ్ నిర్మాణం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ ఫామ్ పౌండ్ నిర్మాణం ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి చెందటంతో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో కొంతమంది రైతులు ఫామ్ పౌండ్ లలో చేపల పెంపకం లో విజయం సాధించారని, అందరూ వారిని ఆదర్శంగా తీసుకొని లాభాలు గడించాలన్నారు. అనంతరం తోకల గూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీల ద్వారా నిర్మిస్తున్న పొలం బాటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న కూలీలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు అవసరమైన పలుగులు, పారలు అందజేస్తామన్నారు. కూలీలతో ముచ్చటిస్తూ వారితో పాటుగా పలుగు, పార చేతబట్టి కలెక్టర్ పని చేశారు. పోకలగూడెం పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. రావికంపాడు గ్రామపంచాయతీ నందు నిర్మిస్తున్న కమ్యూనిటీ పశుశాల పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెట్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అదే గ్రామంలో పలువురు రైతులు సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి, రైతులకు అంతర్ పంటలు వేయడం ద్వారా రైతులు ఏ విధంగా ఆర్థిక అభివృద్ధి చెందవచ్చు వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంపీడీవో అశోక్, ఏవో నవీన్, ఎంపీ ఓ ఖాన్, ఏపీవో శ్రీను మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలు మరవొద్దు








**భద్రాద్రి జిల్లా బ్యూరో, ములకలపల్లి 15 మే 25 (న్యూస్ తెలంగాణ):** గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు అంతరించిపోకుండా గిరిజన పెద్దలు మరియు యువతి యువకులు కుటుంబ సభ్యులతో కలిసి నేటికీ పాత తరం సాంప్రదాయాల ప్రకారం పండుగ వాతావరణంలా భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ అన్నారు. గురువారం నాడు ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామపంచాయతీలోని రాజీవ్ నగర్ గ్రామంలో గిరిజనులు జరుపుకుంటున్న భూమి పండుగలో ఆయన పాల్గొన్నారు. భూమి పండుగకు ఆ గ్రామానికి వచ్చిన ప్రాజెక్టు అధికారిని గిరిజనులు అందరూ కలిసి ఆదివాసి సాంప్రదాయ ప్రకారము ఘనంగా స్వాగతం పలికారు. పండుగలో భాగంగా గిరిజన పెద్దలు యువకులతో కలిసి విలంబులతో కోడిగుడ్డును పూజించి, దానిని వారి దేవుడు ఎదురుగా పెట్టి బాణాలతో పగలగొట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ పాతతరం గిరిజన పెద్దలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు మర్చిపోకుండా ఏ కార్యం తలపెట్టిన ముందుగా గిరిజనుల సాంప్రదాయ ప్రకారం వారి దేవతలను పూజించి పనులు ప్రారంభిస్తారని అన్నారు. అలాగే దుక్కి దున్నే ముందు భూమి పూజలు చేసి, విత్తనాలను దేవుని ముందు ఉంచి పూజలు చేసి, వాటిని పొలాలలో చల్లితే పంటలు బాగా పండుతాయి అని విశ్వసించి కుటుంబ సభ్యుల వలె అందరూ పూజించిన విత్తనాలను పంచుకొని పొలాల్లో చల్లుకోవడం వారి ఐక్యమత్యానికి నిదర్శనం అని అటువంటి విత్తనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మారుమూల గ్రామమైన గుండాలపాడును జేసీ శర్మ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన సమయంలో ఆ గ్రామాన్ని మొట్టమొదటిసారి సందర్శించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించారని, 35 సంవత్సరాల తర్వాత మా గ్రామాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ సందర్శించి గ్రామంలోని సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకోవడంతో ఆ గ్రామములోని ఆదివాసి గిరిజన ప్రజలందరూ ఆటపాటలతో గిరిజన సాంప్రదాయంతో ఘనంగా స్వాగతం పలికి తమ గ్రామంలోకి తీసుకువెళ్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పిఓ దృష్టికి తీసుకువచ్చారు. మారుమూల గ్రామమైన మా గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని, పంటలు పండించుకోవడానికి కరెంటు బోరు మోటర్లు అవసరం ఉన్నదని అలాగే గ్రామంలోని గిరిజన రైతులకు పోడుపట్టాలు కూడా సరిగా అందడం లేదని గిరిజనులు పీవో దృష్టికి తీసుకురాగా, ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం, కరెంటు బోరు మోటార్లు అందిస్తానని, పోడు భూముల పట్టాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి అందరికీ పోడు పట్టాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామస్తులు అందరూ కలిసి పిఓ గారిని అభినందిస్తూ భూమి పూజలు గాని, గిరిజన సంప్రదాయ ప్రకారం జరుపుకునే పండుగలలో పాల్గొన్న మొట్టమొదటి పీవో మీరేనని అలాగే గిరిజన సంస్కృతిని ప్రాచుర్యం లోకి తీసుకురావడానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేసినందుకు గ్రామంలోని మహిళలు పిఓను ఘనంగా సన్మానించి, మా గ్రామస్తులంతా ఎంతో అదృష్టం చేసుకుంటే ఒక ఐఏఎస్ ఆఫీసర్ 35 సంవత్సరాల తర్వాత మా గ్రామానికి చేరుకొని మా సమస్యలు విని పరిష్కరించడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి మరియు గ్రామంలోని కుల పెద్దలు, యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..!

### - టిడిపి పరిశీలకుడు శ్రీమన్నారాయణ





**హుజూర్ నగర్ నియోజకవర్గం న్యూస్ తెలంగాణ మే 01** బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు అమరవరపు శ్రీమన్నారాయణ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మంచి ఆవరణ లభిస్తుందని , కొద్ది రోజుల క్రితం జరిగిన సభ్యత్వ నమోదు ఇందుకు నిదర్శనం అని అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవం అయ్యాయన్నారు అన్నారు. మరో రెండు మండలాలలో పోటీ నెలకొనగా పార్టీ అధిష్టానానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. నేరేడుచర్ల పట్టణం రూరల్ మండల కమిటీలను కూడా త్వరలోనే నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు బెల్లంకొండ రామజోగి గౌడ్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి పార్లమెంటు కార్యదర్శి పంట చిన్నకోటిరెడ్డి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే మస్తాన్ నాయకులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ కీసరి నాగయ్య , ముదిరాజ్ కస్తాల కనక రత్నం, బానోతు నాగేశ్వరావు నాయక్, మేకల రామారావు యాదవ్ ,బాలాజీ నాయక్ ,కొండలు, వీరభద్రరావు ,పోల గాని సురేష్ గౌడ్ ,తురక గోపి , గుండు వెంకటేశ్వర్లు గౌడ్ ,బాలయ్య ,అమరయ్య , ధారగాని కాశయ్య గౌడ్ ,వల్లపు దాసు కోటయ్య గౌడ్, ఆవులపాటి శ్రీను, బత్తిని జానకి రాములు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కష్టాల మహేష్ , అయిల వెంకన్న గౌడ్ ,దొంతగాని సోమయ్య ,మేకల వెంకటేశ్వర్లు, దొంతగాని వెంకటేశ్వర్లు , కొమ్మ గాని వెంకట్రావమ్మ ,కస్తూరి సంతోషమ్మ ,అనూష బానోతు సత్యవతి , తదితరులు పాల్గొన్నారు

# ఈదురుగాలులకు కూలిన చెట్టు, విద్యుత్ స్తంభాలు.

### - నిలిచిన విద్యుత్ సరఫరా, ప్రయాణీకులకు అడ్డంకి.
### - వెంటనే స్పందించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది.





**కేసముద్రం, మే 15, న్యూస్ తెలంగాణ:** గురువారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులతో చెట్టు, విద్యుత్ స్తంభాలు కూలి ప్రయాణీకులకు ఇబ్బందులు ఏర్పడ్డ సంఘటన కేసముద్రం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు మండల కేంద్రంలోని ఆర్య వైశ్య భవన్ సమీపంలోని చెట్టు కూలి రెండు విద్యుత్ స్థంభాలు విరిగి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా గురువారం వారాంతపు సంత కావడంతో ప్రజలకు రాకపోకలు నిలిచాయి. విషయం తెలుసుకున్న పోలీసులు,మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై పడిన చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు.

# ఘనంగా గంగమ్మ తల్లి జాతర



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) మే 15** గంగమ్మ తల్లి దర్శనం అనంతరం జాలే శ్రీను యాదవ్ మాట్లాడుతూ మునుసుబ్ బంజర గ్రామంలో గంగా జాతర లో పాల్గొన్న జాలె శ్రీను యాదవ్ మూడు రోజులపాటు జరగనున్న గంగమ్మ జాతర పండుగ ఈరోజు బోనాలు చెల్లించడం జరుగుతుంది మారసటి రోజున వరద పాయసం గంగమ్మ కళ్యాణం కార్యక్రమం జరుగును గంగమ్మ జాతర యాదవుల వారి కులదైవం అయిన గంగమ్మ తల్లిని నిత్యం పూజిస్తుంటారు గంగమ్మ తల్లిని శక్తివంతమైన గ్రామ దేవతగా భావిస్తారు అమ్మవారిని చాలా మంది భక్తులు దర్శించుకుంటారు గంగమ్మ తల్లి దర్శించుకున్న వారి కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు గంగమ్మ తల్లి తమను చల్లగా కాపాడాలని కోరుకుంటూ ప్రజలు ఈ జాతర చేస్తున్నారు జాతర వస్తే ఎవరైనా ఏం చేస్తారు అమ్మవార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో నైవేద్యాలు పెట్టి మొక్కులు చెల్లించుకొని పిండివంటలు వండుకొని పిల్ల పాపలు బంధువులతో కలిసి సరదాగా గడుపుతారు ఈ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా జరిగే జాతరలో మూడు రోజులు పాటు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామంలోని యువత యువకులు మహిళలు కోలాటం డాన్స్ లు ఆడుతారు. యాదవ్ కులం పెద్ద గొల్ల రేలాభద్రయ్య సారగొల్ల జక్కుల కృష్ణ పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని సమిష్టంగా ఈ జాతరను విజయవంతం చేసినారు

# ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలి



**కేసముద్రం,మే 15, న్యూస్ తెలంగాణ** కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో కో-పరేటివ్ సెంటర్లో పనిచేస్తున్న హమాలీల వద్ద ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఈనెల 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా చేసిందని దీని ద్వారా పెట్టుబడిదారి,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉండడానికె ఈ విధంగా చేయడం జరిగిందని ఇది కార్మికులకు ఎంతో నష్టదాయకమని ఆయన అన్నారు. అలాంటి వాటిని రద్దు చేయాలని అదేవిధంగా అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం,అస ంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం చేయకపోవడాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యాటగాని శ్రీనివాస్,కలపాక వంశీ,జల్లే జాన్సన్,యాటగాని రాములు,గడ్డం నర్సయ్య,పానుగంటి రాములు,అయినల శ్రీనివాస్,చాగంటి రాములు,కలపాక శ్రీను,మునుగోడు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ తెలంగాణ
శుక్రవారం, మే 16 ,2025
సమగ్ర తెలుగు దిన పత్రిక


# జానల్ దిన్న రైతు వేదక దొంగలు అడ్డా.

**సామాగ్రిని దొంగలించిన వారిపై చర్యలు తీసుకోవాలని.**

**వ్యవసాయఅధికారిది జావీద్ ఫిర్యాదు.**






నేరేడుచర్ల, మే 15: ( న్యూస్ తెలంగాణ ) నేరేడుచర్ల మండలంలోని జానల్ దిన్న రైతు వేధికలోని సామాగ్రిని దొంగలించిన వారిని పట్టుకోని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వ్యవసాయాధికారి జావిద్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం రైతు వేదికను సందర్శించినప్పుడు దానిలో పెద్ద టేబుల్, అల్మార్ ఉందని నేడు అవి కూడా కనిపించడం లేదన్నారు. గతంలో కూడా రైతు వేధిక తులుపులు పగులగొట్టి దానిలోని ఫ్యాన్లు, మోటర్, ట్యూబైట్స్, చైర్స్, కరెంటు మీటర్ వైర్, ఫైల్స్ గుర్తు తెలియన వ్యక్తులు దొంగలించకపో యారని, స్విచ్బోర్డులు కూడా ధ్వసం చేశారని తెలిపారు. గతంలో అనేక సార్లు రిపేర్ చేయించినప్పటికీ ఫలితం లేదని, ఈ మేరకు ఉన్నతాధికారులకు సమాచారం అందించామని వారి సూచనల మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ముళ్ల సంతోషమ్మ ధన్యజీవి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వ్యాఖ్య**



పాలకీడు మే 15: ( న్యూస్ తెలంగాణ )
 పాలకీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య మాతృమూర్తి ముళ్ళ సంతోషమ్మ ధన్యజీవి అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం నాడు ఆయన పాలకవీడు మండలంలోని గుండెబోయిన గూడెం గ్రామంలో జరిగిన ముళ్ళ సంతోషమ్మ సంతాప సభలో ప్రసంగిస్తూ... ముళ్ళ సంతోషమ్మ మరణం గుండెబోయిన గూడెం గ్రామానికే కాక కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని తన కుమారులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు జీవిత భద్రత లేదని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు తెచ్చే విఫల ప్రయత్నం చేసిందని ఆయన ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు లేక యువశక్తి నిర్వీరైపోతుందని విద్యార్థులకు సరైన చదువుకునే అవకాశాలు లేవని చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల కొరకు ఎల్లప్పుడూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అండగా ఉండాలనిఅదే సంతోషమ్మ కిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాళ ధనుంజయ నాయుడు పాలక వీడు నేరేడుచర్ల మట్టంపల్లి మండలాల సిపిఐ కార్యదర్శులు ముళ్ళ జానయ్య కత్తి శ్రీనివాసరెడ్డి అమరారపు పున్నయ్య నేరేడుచర్ల పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ %రూ% లక్ష్మి, నర్సమ్మ, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కడావత్ యోగి జన్మదిన వేడుకలు.

**శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు**

**అనాధ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం పంపిణీ చేశారు**



నస్రుల్లాబాద్ మే 15 (న్యూస్ తెలంగాణ) నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజున ఎక్స్ రోడ్ వద్ద అరోమా దాబా ఆవరణంలో ఘనంగా స్నేహితుల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు అందరూ కలిసి కేక్ కట్ చేసి. టపాకాయలు కాల్చి. అంగరంగ వైభవంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుకున్నారు. ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాజా వెంకటేశ్వరరావు అరోమా దాబా ప్రిపరేటర్ విప్లవ సంతోష్. శివ సాయి సిమెంట్ బ్రిక్స్ ప్రొప్రైటర్ దాది మల్లేష్ (ముదిరాజ్) ఎస్టీ సెల్ చైర్మన్ దిలీప్ నూకల విట్టల్. (బైక్ మెకానిక్)అశోక్ గౌడ్, (ఫోటోగ్రాఫర్) కుమ్మరి రాజు (ఫోటోగ్రాఫర్) స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి నమూనా సేకరణ విధానంపై రైతులకు అవగాహన

**- కే.వి.కే-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్**

గరిడేపల్లి మే 15: ( న్యూస్ తెలంగాణ ) గరిడేపల్లి మండలంలోని రేగులగడ్డ తండాలో గురువారం రోజు భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి మృత్తిక శాస్త్రవేత్త అరిగెల కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ, ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి అయిన ప్రతి రైతు తమ భూమి యొక్క మట్టి నమూనాను సేకరించి భూసార పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు. ఎండాకాలం తొలకారి వర్షాలకి లోతన వేసవి దుక్కులు చేసుకొని పశువుల ఎరువులు. పచ్చిరొట్ట ఎరువులు వేసుకున్నట్లయితే భూసారం పెరుగుతుందని తెలిపారు. తర్వాత రైతులకు మట్టి నమూనా సేకరించే విధానాలను వివారించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, రైతులు



బి. శ్రీనివాస్, డి. నారాయణ, ఎస్. లింగయ్య, బిక్షం మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**- టిడిపి పరిశీలకుడు శ్రీమన్నారాయణ.**



హుజూర్ నగర్ మే 15: ( న్యూస్ తెలంగాణ ) బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు అమరవరపు శ్రీమన్నారాయణ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ. గ్రామ స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మంచి ఆవరణ లభిస్తుందని , కొద్ది రోజుల క్రితం జరిగిన సభ్యత్వ నమోదు ఇందుకు నిదర్శనం అని అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఐదు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవం అయ్యాయన్నారు అన్నారు. మరో రెండు మండలాలలో పోటీ నెలకొనగా పార్టీ అధిష్టానానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. నేరేడుచర్ల పట్టణం రూరల్ మండల కమిటీలను కూడా త్వరలోనే నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు బెల్లంకొండ రామజోగి గౌడ్ టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు రామయ్య గౌడ్ పార్లమెంటు కార్యదర్శి పంట చిన్నకోటిరెడ్డి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే మస్తాన్ నాయకులు కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ కీసరి నాగయ్య , ముదిరాజ్ కస్తాల కనక రత్నం, బానోతు నాగేశ్వరావు నాయక్, మేకల రామారావు యాదవ్ ,బాలాజీ నాయక్ ,కొండలు, వీరభద్రరావు ,పోల గాని సురేష్ గౌడ్ ,తురక గోపి , గుండు వెంకటేశ్వర్లు గౌడ్ ,బాలయ్య ,అమరయ్య , ధారగాని కాశయ్య గౌడ్ ,వల్లపు దాసు కోటయ్య గౌడ్, ఆవులపాటి శ్రీను, బత్తిని జానకి రాములు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కష్టాల మహేష్ , అయిల వెంకన్న గౌడ్ ,దొంతగాని సోమయ్య ,మేకల వెంకటేశ్వర్లు, దొంతగాని వెంకటేశ్వర్లు , కొమ్మ గాని వెంకట్రావమ్మ ,కస్తూరి సంతోషమ్మ ,అనూష బానోతు సత్యవతి , తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను

**- టిడిపి మండల అధ్యక్షుడు కీసర నాగయ్య**

గరిడేపల్లి మే 15: ( న్యూస్ తెలంగాణ ) మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై పునరువైభవానికి కృషి చేస్తానని టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. గురువారం రోజు తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పార్టీ పరిశీలకులు అమరారపు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల కమిటీ టిడిపి అధ్యక్షుడిగా కీసరి నాగయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా పోలగాని సురేష్ గౌడ్ లను నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో కీసరి నాగయ్య మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. త్వరలో జరగనున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోటీకి సమాయత్తం చేస్తున్నట్టు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో అన్ని స్థానాల్లో బలమైన కేడర్ ఉందని, తెలంగాణలో అభివృద్ధి కేవలం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిందని. ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని. ఈనాటికి గ్రామాల్లో సిసి రోడ్లు, వ్యవసాయ రోడ్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణం, పాఠశాల భవనాలు, ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు, బస్టాండ్, సబ్ స్టేషన్, వంటి మౌలిక సదుపాయాలు కేవలం తెలుగుదేశం హయాంలో జరిగినవేనని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మండలంలోని తెలుగుదేశం కార్యకర్తలకు, నందమూరి, నారా, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రైతుల ఆందోళన స్పందించిన అధికారులు

**వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు**

న్యూస్ తెలంగాణ ఉమ్మడి పాలమూరు: వీపనగండ్ల మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం రైతులు సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం చేయాలని ఆందోళన చేశారు. అధికారులు స్పందించి గురువారం తూముకుంట సొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు తాసిల్దార్ వరలక్ష్మి కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వడ్లను త్వరగా కొనాలని ఇక్కడ కొనుగోలు చేసినటువంటి వడ్లను పెబ్బేరు రైస్ మిల్ కు తరలించాలని సొసైటీ సీఈఓ రాముకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా త్వరగా కొనుగోలు చేయాలని రెండు మూడు రోజుల్లో వర్షాలు వచ్చే విధంగా ఉన్నాయని రైతులకు ఎలాంటి అపార నష్టం జరగకుండా చూడాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అదన కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వీపనగండ్లలో ఉన్నటువంటి గోదామును ఈ మండలానికి వర్తింపజేయాలని కోరారు. గన్ని బ్యాగులు త్వరగా తెప్పించి కొనుగోలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీరయ్య యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ సూర్యనారాయణ సింగిల్ విండో సొసైటీ సీఈఓ రామ్ పోతుల వెంక రెడ్డి, భరత్ రెడ్డి, మణికొండ గోపి, వైయస్ వెంకటయ్య, యూత్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాము రాజశేఖర్, కావలి మహేష్ యాదయ్య ఏపీఎం బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

